# వర్కింగ్ జర్నలిస్ట్


## సమాచార స్రవంతి

సంపుటి : 12 సంచిక : 7 జూన్ 2023 వెల : రూ.5/-



మే 29 డిమాండ్స్ డే సందర్భంగా సమాచార శాఖ కమిషనర్‌ను కలిసిన ఫెడరేషన్ ప్రతినిధివర్గం

## బ్రిటీష్ చక్రవర్తికి జూలియస్ అసాంజే లేఖ





మే 17న విజయవాడలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశానికి హాజరైన మీడియా అకాడెమీ చైర్మన్‌కు వినతిపత్రం అందజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు



మే 17న విజయవాడలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశానికి హాజరైన అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబును సత్కరిస్తున్న ఆర్టీఐ చీఫ్ కమిషనర్ ఆర్.ఎం.బాషా



మే 17న విజయవాడలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశంలో మాట్లాడిన భక్తవత్సలం, బిఎన్ ప్రసాద్, చంద్రమోహనరాజు, బి.ఈశ్వర్, ఎంబి నాథన్, కె.మునిరాజు, నాగేంద్ర, వి.నవీన్‌రాజ్, జి.శ్రీనివాస్, కె.సుధాకర్, జబీర్, వై.శ్రీనివాస్‌లు.



మే 29న ఒంగోలులో ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జర్నలిస్ట్ డిమాండ్స్ డే దృశ్యం

# వర్కింగ్ జర్నలిస్ట్ సమాచార స్రవంతి

**సంపుటి: 12     జూన్ 2023     సంచిక: 7**


## లోపలి పేజీల్లో...


మీడియాపై అవినాష్ అనుచరుల దాడులు .............. 6

వార్తాసేకరణకు వెళ్లే జర్నలిస్టులకు రక్షణ........... 8

జర్నలిస్టు మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా...................... 9

జర్నలిస్టు కుటుంబానికి చేయూత....................... 10

రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే......................... 11

కమిషనర్‌కు వినతిపత్రం ....................... 15

జర్నలిస్టులపై దాడి చేసిన.................................. 18

పాయకరావుపేట ప్రెస్‌క్లబ్ ............................ 20

కారాగారం కాదిది కమనీయ మందిరం .................... 21

జర్నలిస్టు సుబ్బారావుకు ఎక్సలెన్సీ అవార్డు ....... 24

ఫెడరేషన్ నాయకులు కామేశ్వరరావు కన్నుమూత....... 25

కొత్త దర్బార్ ప్రతాప్ కన్నుమూత............ 26



**సంపాదకులు**

**ఎ.అమరయ్య**

**వర్కింగ్ ఎడిటర్స్**

**ఎన్.కొండయ్య     ఎం.ఎ.రవూఫ్**

**సంపాదకవర్గం**

| | |
|---|---|
| జి.ఆంజనేయులు | ఎస్.వెంకట్రావు |
| వి.నవీన్‌రాజ్ | ఎమ్. శ్రీనివాస్ |
| బి.ఎన్.ప్రసాదరావు | వి.గోపి |
| వి.రామారావు | ఆర్.రామాంజనేయులు |
| బి. ఈశ్వరరావు | కె.వేణుగోపాలరావు |
| టి.మద్దులేటి | వి.భక్తవత్సలం |
| ఒ.శాంతి | ఎస్.మురళీశంకర్ |
| కె.ఎస్.శంకరరావు | జి. శీనుబాబు |
| డి.మధుసూదనరావు | |

డిజైనర్:



**PUBLISHED, PRINTED AND EDITED BY**
**G. Anjaneyulu on behalf of**
**Andhra Pradesh Working**
**Journalists Federation**
H. No.1-7-9/A, Plot No.40, 402, Surabhi Sapphire, Golconda 'X' Roads, Musheerabad, Hyderabad-500 020, A.P. Ph:040-27671067

**PRINTED AT**
**Prajashakthi,** M.B. Bhavan, Near RTC Cross Roads, Hyderabad-500 020.

**EDITOR**
**A.Amaraiah**
e-mail:editorworkingjournalist@gmail.com,
Cell: 9912199494
RNI No. APMUL/2009/37690


# అవే సమస్యలు....అదే ధోరణి!

జర్నలిస్టుల సమస్యలు తీరడం లేదు. వాటి స్వరూపం మారడం లేదు. యేళ్ల తరబడిగా ఉన్న అవే సమస్యలు మళ్ళీ... మళ్ళీ... వెన్నాడుతూనే ఉన్నాయి. ఉద్యోగ భద్రత, పెన్షన్ తదితర సామాజిక భద్రతకు సంబంధించిన అంశాలు మరుగున పడిపోతున్నాయి. అక్రిడిటేషన్లు, ఆరోగ్య బీమా, సమగ్రబీమా తదితర చిన్న చిన్న అంశాలే చాలా పెద్దవిగా మారిపోయాయి. యాజమాన్యాలు తమ బాధ్యత సక్రమంగా నిర్వర్తించేట్లు చూడాల్సిన ప్రభుత్వాలు అందుకు భిన్నంగా వారి బాధ్యతను నెత్తికెత్తుకున్నారు. మరోపక్క జర్నలిస్టు నాన్ జర్నలిస్టుల మధ్య సయోధ్య లేకపోవడం మరో కారణం. పత్రికలకు సంబంధించి ప్రచురణ కేంద్రాలున్న చోట ప్లాంట్ లెవల్ యూనియన్లు లేకుండా పోయాయి. బ్రాడ్‌కాస్ట్ మీడియాలో సిఈవోగా వచ్చేవారో, ఎడిటర్‌గా వచ్చేవారో తమ సొంత బలగాన్ని తెచ్చుకుంటారు. కనుక యూనియన్ల ప్రస్తావనే ఉండదు. జీతాలు రాకపోయినా అడిగేందుకు అవకాశాలుండవు. జిల్లాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసేవారి స్థితి వారు చెల్లించే కప్పాన్ని బట్టి నిర్ణయమవుతుంది. కనుకనే వృత్తిప్రమాణాలు నామమాత్రమైనాయి. యాజమాన్యాల ఆలోచనలకు అనుగుణంగా నడుచుకోవడం మినహా మరో మార్గం లేదు. కనుకనే ఇటీవల కాలంలో మీడియాలో ప్రత్యేకవార్తా కథనాలు లేకుండా పోయాయి. ఒకవేళ ఉంటే అవి వారి ప్రయోజనాలను పరిరక్షించేవి తప్ప మరోకటి కాదు. జర్నలిస్టు సంఘాల పోరాట రూపాలు కూడా పరిమితమయ్యాయి. వేతన సిఫారసుల అమలు, ఇతర సదుపాయలు, జర్నలిస్టులు ఎదుర్కొనే రకరకాల సమస్యల గురించి యాజమాన్యం పట్టించుకోవడం లేదని మీడియా సంస్థల్లో ఆందోళనలు జరిగి చాలా యేళ్లయింది. అంటే పరిస్థితి అద్భుతంగా ఉన్నదని కాదు, ఎంతమాత్రం ఆశాజనకంగా లేదని స్పష్టమవుతోంది. మీడియాలోని పనిచేస్తున్న జర్నలిస్టులు, ఇతర సిబ్బంది పరిస్థితి మెరుగుపడాలంటే అన్నింటికంటే ముందుగా మీడియాలో పనిచేసేవారి మధ్య ఐక్యత అవసరం. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల మధ్య ఐక్యత ఎన్ని మంచి ఫలితాలను ఇవ్వగలదో గతంలోని అనేక ఉదాహరణలే అందుకు తార్కాణం. అలాంటి పరిస్థితి నెలకొనేందుకు జర్నలిస్టు సంఘంగా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ తన వంతు కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తించేందుకు అన్నివేళలా సంసిద్ధంగా ఉంది. ఇప్పటికే ఉద్యోగ భద్రతకు సంబంధించి జర్నలిస్టుల జాతీయ సంఘం నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) సహకారంతో సుప్రీంకోర్టులో కేసు వేసింది. జర్నలిస్టులు, నాన్ జర్నలిస్టుల మధ్య సయోధ్య పెరిగేందుకు వీలుగా ప్రచురణ కేంద్రాలున్న అన్ని చోట్ల సమైక్య సమావేశాలు నిర్వహించే ప్రయత్నాలు మొదలుపెట్టింది. బ్రాడ్‌కాస్ట్ మీడియాలో కూడా ఈ ప్రయత్నం జరగాల్సి ఉంది.

సర్క్యులర్ నెం. 52/2021/ప్రధానకార్యదర్శి దీ: 18-05-2023

రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులకు,

మిత్రమా!

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్) కార్యవర్గ సమావేశం 2023 మే 17వ తేదీ విజయవాడ ఠాగూర్ గ్రంథాలయ ఆడిటోరియంలో ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్.వెంకట్రావు అధ్యక్షతన ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరిగింది. తొలుత ఎన్.ఎ.జె కోశాధికారి ఎ.అమరయ్య సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించారు. గత సమావేశం నుంచి ఇప్పటివరకు మరణించిన జర్నలిస్టులకు సమావేశం రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించింది. అధ్యక్షుని తొలి పలుకుల అనంతరం ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు కార్యకలాపాల నివేదిక, 2022 సెప్టెంబరు నుంచి 2023 ఏప్రిల్ వరకు జమాఖర్చుల నివేదిక, 2023 మీడియా డైరీ ఆదాయ వ్యయాల వివరాలను కార్యవర్గం ముందుంచారు.

సమావేశానికి వివిధ కారణాల రీత్యా హాజరుకాలేకపోతున్నట్లు పి.పరమేశ్వరరావు, కె.వేణుగోపాల్, టి.మద్దులేటి, శంకరరావు, జి.నాగేశ్వరరావు, బ్రహ్మంలు తెలియజేశారు.

కార్యవర్గ సమావేశం సందర్భంగా జర్నలిజం రంగంలో సుదీర్ఘకాలం పనిచేసి ఉన్నత పదవులు పొందని జర్నలిస్టులతో ఆత్మీయ అతిథి సమావేశాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో శ్రీ సి.రాఘవాచారి మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు, అధికార భాషా సంఘం అధ్యక్షులు పి.విజయబాబు, సమాచార హక్కు చట్టం చీఫ్ కమిషనర్ ఆర్.ఎం.భాషాలు పాల్గొని ఫెడరేషన్ చేస్తున్న కార్యకలాపాలను అభినందించారు. ఫెడరేషన్‌కు అన్ని రకాలా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై మీడియా అకాడెమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు ఫెడరేషన్ ప్రతినిధివర్గం ఒక వినతిపత్రాన్ని సమర్పించింది.

ప్రధానకార్యదర్శి ప్రవేశపెట్టిన కార్యకలాపాలు, జమాఖర్చుల నివేదికపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులందరూ చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. చర్చలో పాల్గొన్నవారిలో నాగేంద్ర (కర్నూలు), బి.ఎన్.ప్రసాద్ (పల్నాడు), రత్నాకర్ (గుంటూరు), భక్తవత్సలం (ప్రకాశం), నవీన్ రాజ్ (కాకినాడ), జబీర్ (ఏలూరు), జి.శ్రీనివాస్ (విశాఖపట్నం), ఈశ్వర్ (అనకాపల్లి), వై.శ్రీనివాస్ (కృష్ణా), ఎం.బి.నాథన్ (ఎన్‌టిఆర్ జిల్లా), కె.మునిరాజు (తిరుపతి), చంద్రమోహన్‌రాజు (కడప), ఎ.అమరయ్యలు ఉన్నారు.

అనకాపల్లి నుంచి వచ్చిన ఈశ్వర్ 5వేల రూపాయలు సభ్యత్వం చెల్లించారు. కాకినాడ జిల్లా సభ్యత్వంగా నవీన్ రాజ్‌కు ఇవ్వాల్సిన 20 వేల రూపాయల మొత్తాన్ని రుసుంగా పరిగణించమని కోరారు. ఎట్టి పరిస్థితుల్లోనూ రాష్ట్ర కార్యాలయం కొనసాగించాలని సమావేశంలో పాల్గొన్న వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. రాష్ట్ర మహాసభను విశాఖపట్నంలో జరిపేందుకు ఆ జిల్లా శాఖ తమ సంసిద్ధతను వ్యక్తం చేసింది. ఫెడరేషన్ బకాయిలను తీర్చేందుకు వీలుగా ఒక ప్రత్యేక సంచికను తీసుకురావాలని, అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సమావేశం భావించింది. సంఘ నిర్మాణంపై, మారిన పరిస్థితుల్లో సంఘం పనితీరు కూడా మారాల్సిన అవసరాన్ని గురించి దానిపై స్పష్టమైని నిర్దిష్ట కార్యాచరణ రూపొందించేందుకు వీలుగా అన్ని జిల్లాల ప్రతినిధులతో కూడిన ఒక నిర్మాణ సమావేశాన్ని నిర్వహించడం అవసరమని సమావేశం భావించింది. చర్చల అనంతరం సమావేశం దిగువ తీర్మానాలను ఆమోదించింది.

1. జర్నలిస్టుల అక్రిడిటేషన్ల సమస్య పరిష్కారం, ఇళ్లస్థలాల సమస్యతో పాటు ఇతర సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి మరోసారి తీసుకువచ్చేందుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో మే 29వ తేదీ డిమాండ్స్ డే నిర్వహించాలని కార్యవర్గం

జిల్లా శాఖలకు పిలుపిచ్చింది. స్థానికంగా ఉండే సమస్యలను కూడా ఈ సందర్భంగా ప్రస్తావించాలి.

**2.** మే నెలాఖరు నాటికి సభ్యత్వ పునరుద్ధరణ కార్యక్రమం ముగించి రాష్ట్ర కేంద్రానికి రుసుంతో సహా జాబితాలను పంపించాలి. తక్షణమే ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశాలను నిర్వహించి కొత్త జిల్లాలకు కన్వీనింగ్ కమిటీలను ఏర్పాటు చేయాలి. అందుకు రాష్ట్ర కేంద్రం నుంచి బాధ్యులు హాజరవుతారు.

**3.** జూన్ నెలాఖరు నాటికి రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో కమిటీల ఏర్పాటు జరగాలని జిల్లా శాఖలకు కార్యవర్గం ఆదేశించింది.

**4.** జులై 15 నాటికి జిల్లాల మహాసభలను పూర్తి చేయాలి.

**5.** ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లాలో అభివృద్ధి సదస్సులను నిర్వహించే ప్రయత్నం జరగాలి. ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధి - సమస్యలు - సమాధానాలు పేరుతో అన్ని జిల్లాల్లో ఆయా జిల్లా వనరుల వినియోగం, అభివృద్ధి అవకాశాలపై మేధావులు, పారిశ్రామికవేత్తలు, విద్యావేత్తలు, ఇతర ప్రముఖులతో సమావేశాలను నిర్వహించాలి.

**6.** ఫెడరేషన్ 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని ఒక ప్రత్యేక సంచికను తీసుకురావాలి. అందుకు అన్ని జిల్లా శాఖలు తమ సంపూర్ణ సహకారాన్ని అందించాలి. ఈ ప్రత్యేక సంచిక వెలువరించేందుకు ఒక కమిటీని త్వరలో ఏర్పాటుచేయాలి.

**7.** వర్కింగ్ జర్నలిస్టు మాసపత్రిక ప్రతినెలా క్రమం తప్పకుండా వస్తున్నది. ఆ పరంపర కొనసాగించేందుకు వీలుగా జిల్లా శాఖలు ప్రకటనలు పంపించాలి. జిల్లాల్లో జరిగే సంఘటనలు, ఫెడరేషన్ చేపట్టే కార్యకలాపాలపై సమాచారం, ఫోటోలను ఎప్పటికప్పుడు పంపించండి. ఫోటోలు నాణ్యంగా ఉండేట్టు చూడండి.

కొత్త జిల్లా శాఖల కమిటీలతో నిత్యనూతనంగా పనిచేసేందుకు అన్ని జిల్లా శాఖలు సిద్ధం కావాలని కోరుకుంటూ.....

అభివందనాలతో....

భవదీయుడు

(జి.ఆంజనేయులు)

ప్రధానకార్యదర్శి





హైదరాబాద్‌లో అవినాష్ అనుచరుల దాడిలో ధ్వంసమైన కెమెరా, కార్లు

# మీడియాపై అవినాష్ అనుచరుల దాడులు - జర్నలిస్టుల నిరసన




కడప పార్లమెంటు సభ్యుడు వై.ఎస్.అవినాష్‌రెడ్డి అనుచరులు హైదరాబాద్, కర్నూలులో మీడియాపై విరుచుకుపడి దాడి చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్లు తీవ్రంగా ఖండిస్తున్నాయి. మాజీమంత్రి వై.ఎస్.వివేకానందరెడ్డి హత్యకేసుకు సంబంధించి సిబిఐ విచారణకు హాజరయ్యే వ్యవహారంలో మీడియా పట్ల ఆయన అనుచరులు వ్యవహరించిన తీరు, మీడియాపై దాడి చేయడం ఎంతమాత్రం సమంజసం కాదని ఫెడరేషన్ భావిస్తోంది. హైదరాబాద్‌లో అవినాష్ వాహనాన్ని అనుసరిస్తున్న మీడియా వాహనాలపై ఆయన అనుచరులు దాడిచేసి కెమెరాలను ధ్వంసం చేశారు. కార్లపై రాళ్లను రువ్వారు. భయానక పరిస్థితిని సృష్టించారు.




మీడియాపై జరుగుతున్న దాడులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కర్నూలులో పోలీసు అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధివర్గం



నంద్యాలలో



ఆదోనిలో

హైదరాబాద్‌లో ఎ బి ఎన్ ఆంధ్రజ్యోతి, హెచ్ఎంటివి రిపోర్టర్లు, ఇతర సిబ్బంది పై హైదరాబాద్ లోని మాసాబ్ ట్యాంక్ సమీపంలో దాడికి పాల్పడి, వాహనాలు, కెమేరాలు ధ్వంసం చేశారు. అనంతరం కర్నూలులో ఆయన తల్లి వైద్యచికిత్స పొందుతున్న ఆస్పత్రి వద్దకు వచ్చిన మీడియాపై కూడా అవినాష్ అనుచరులు విచక్షణారహితంగా దాడికి దిగాడు. ఆ




చుట్టుపక్కల మీడియా కనిపించకూడదని అప్రకటిత ఆంక్షలు విధించడమే కాక అక్కడకు వచ్చిన వారిపై దాడులకు పాల్పడ్డారు. ఈ వైఖరి మీడియాపై అవినాష్ అనుచరుల అసహన వైఖరిని వ్యక్తం చేయడమే కాక తాము ఏమి చేసినా చెల్లుతుందనే ధోరణి వ్యక్తం చేస్తున్నది. ఈ సంఘటనపై స్పందించిన జిల్లాలోని ఫెడరేషన్, ఎపిబిజెఎ ప్రతినిధులు కర్నూలు జిల్లా కేంద్రంలో స్థానిక పోలీసు అధికారులను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సంఘటనలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ కర్నూలు జిల్లాలోని పలు నియోజకవర్గ కేంద్రాల్లో ఆందోళన చేశారు. ధర్నాలు, ప్రదర్శనలు నిర్వహించి దాడులకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ అధికారులకు వినతిపత్రాలను సమర్పించారు.

# వార్తా సేకరణకు వెళ్ళే జర్నలిస్టులకు రక్షణ కల్పించాలి



కర్నూలు నగరంలోని విశ్వభారతి హాస్పిటల్‌లో కవరేజ్ కి వెళ్ళిన జర్నలిస్టులపై దాడులకు పాల్పడిన కడప ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులను,దాడికి ప్రోత్సహించిన పెద్దలను వెంటనే అరెస్టు చేయాలని కళ్ళకు గంతలు కట్టుకొని వినూత్నంగా ధర్నా నిర్వహించి ఏపీడబ్ల్యూజెఎఫ్ ఎమ్మిగనూరు తాలూకా కమిటీ అధ్యక్షుడు షబ్బీర్, గౌరవ అధ్యక్షులు యూకే చంద్ర శేఖర్ దేవేంద్ర మూర్తి, గోనెగండ్ల మండలం ఉపాధ్యక్షులు దండు ఖాజా, ప్రజా సంఘాలు సీపీఎం, సీపీఐ రైతు కూలి సంఘం నాయకులు, విలేఖరులు డిమాండ్ చేస్తూ ఎమ్మిగనూరు తాలూకా కమిటీ తాసిల్దార్ జయన్నకు వినతి పత్రాన్నీ అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వార్తల సేకరణలో భాగంగా కర్నూల్ నగరంలోని విశ్వ భారతి హాస్పిటల్ కు వెళ్లిన ఈనాడు రిపోర్టర్ రామకృష్ణ రెడ్డి,ఆంధ్రజ్యోతి రిపోర్టర్ వెంకటేష్, ఆర్ టీవీ కెమెరామెన్లు చంద్రశేఖర్,నాగేష్ లపై దాడి చేసి కెమెరాలను పగలగొట్టడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. మొన్నటికి మొన్న హైదరాబాదులో ఏబీఎన్, హెచ్ఎంటీవీ రిపోర్టర్ల పై, కెమెరామెన్ ల పై దాడి చేయుడమే కాకుండా కెమెరాలను,వాహనాలను ధ్వంసం చేయడం జరిగిందన్నారు.ఈ ఘటన జరిగి రెండు రోజులు గడవకముందే మరొక్కసారి ఎంపీ అవినాష్ రెడ్డి అనుచరులు రెచ్చిపోయి కర్నూల్లోని రిపోర్టర్లు,వీడియో జర్నలిస్టుపై దాడి చేయడం బాధాకరమన్నారు.

# జర్నలిజం మౌలిక సూత్రాలకు అనుగుణంగా మీడియా

జర్నలిజం మౌలిక సూత్రాలకు విరుద్ధంగా, ఇష్టారీతిగా ప్రస్తుతం కొన్ని మీడియా వర్గాలు వార్తలు ప్రచురించడం శోచనీయమని, సి.ఆర్.మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ కొమ్మినేని శ్రీనివాస రావు అన్నారు. స్థానిక టాగోర్ లైబ్రరీ లో మే 17న జరిగిన ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ,ప్రస్తుతం జర్నలిజం "క్రాస్ రోడ్స్" వద్ద దిక్కు తోచని స్థితిలో వుందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ ధోరణి ని పాత్రికేయులే సరిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. జర్నలిజం మౌలిక సూత్రాల ప్రకారం తమకు నష్టం

**మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాస రావు**

కలిగినా, వాస్తవాన్ని మాత్రమే వార్తగా ప్రచురించాల్సి వుందన్నారు. ఆరోపణలకు గురైనవారి కథనం లేకుండా వార్త ప్రచురించడం ఈ సూత్రాలకు పూర్తి విరుద్ధం అని జ్ఞప్తికి తెచ్చుకోవాలన్నారు. రాజకీయ పరంగా వారి వారి సంబంధాలు ఎలా వున్నా, జరుగుతున్న సంఘటనల్ని వక్రీకరించడం సరైన పద్ధతి కాదన్నారు. అదేవిధంగా, ఒకే అంశం పై ప్రాంతాలవారీగా విభిన్న సూత్రీకరణలు, వార్తా కథనాలు వెలువడుతుండడం ఇటీవలి కాలంలో పెరిగిపోయిందన్నారు. ఇదంతా జర్నలిజం లో నైతిక సూత్రాలను పాటించక పోవడం వల్లనే జరుగుతోందన్న విషయం అందరూ గుర్తుంచుకోవాలని ఆయన కోరారు. పాత్రికేయులందరూ తమ తమ సంఘాల పరిధి లో పనిచేస్తూనే, ఉమ్మడి సమస్యల పట్ల ఐక్యం గా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సి.ఆర్. మీడియా అకాడమీ అన్ని జర్నలిస్టుల యూనియన్లతో స్నేహ పూర్వక వాతావరణం కలిగి వుంటుందని ఆయన పేర్కొన్నారు. జర్నలిస్టులు అందరితో కలిసి పనిచేయాలని కోరుకుంటుందని ఆయన అన్నారు. అటువంటి స్నేహ పూర్వక వాతావరణం



యేర్పడేందుకు అందరూ కలిసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. సి.ఆర్. మీడియా అకాడమీ ఇటీవల ప్రవేశ పెట్టిన జర్నలిజంలో డిప్లమా కోర్సు లో 310 మంది చేరి ప్రతిరోజూ ఉదయం 8గంటల నుంచి 10 గంటల వరకు ఆన్ లైన్ తరగతులకు హాజరవుతున్నారని ఆయన వివరించారు.

డిప్లమో కోర్సు లోని సిలబస్ తో పాటు ప్రతి శనివారం సామాజిక, ఆర్థిక, పరిపాలన వంటి అంశాల మీద ప్రముఖులతో ఆన్ లైన్ విధానంలో అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ అవగాహనా తరగతులలో పాల్గొని పలు అంశాల పై విజ్ఞానం పెంచుకోవాలని జర్నలిస్టులకు ఆయన సూచించారు. త్వరలోనే, రాష్ట్ర స్థాయి అధికారులు, మంత్రులు ఈ అవగాహన తరగతుల్లో పాల్గొని, ప్రధాన అంశాల పై అవగాహన కల్పించనున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనే "లింక్" ను అన్నిజర్నలిస్టుల యూనియన్లకు పంపుతామని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటనల్లో అక్కడి జర్నలిస్టులకు కూడా అవగాహన తరగతులు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కాకినాడ జిల్లాలో "మడ అడవుల" సంరక్షణ పై అవగాహన కల్పించామన్నారు. శ్రీకాకుళం జిల్లాలో "గుడ్ గవర్నెన్స్" పై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ శ్రీ ఆర్. ఎం. భాషా, అధికార భాష కమిటీ అధ్యక్షులు విజయ బాబు, సి.ఆర్. మీడియా అకాడమీ సెక్రటరీ మామిడిపల్లి బాల గంగాధర తిలక్, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఎస్. వెంకట రావు, ప్రధాన కార్యదర్శి జి. ఆంజనేయులు, ఎన్.ఎ.జె కోశాధికారి ఎ.అమరయ్య వివిధ జిల్లాల నుంచి వచ్చిన జర్నలిస్టులు పాల్గొన్నారు.





నూజివీడు నియోజకవర్గంలోని జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు కేటాయించాలని కోరుతూ మండల కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న ఫెడరేషన్ ప్రతినిధులు


## జర్నలిస్టు కుటుంబానికి చేయూత

నూజివీడు మండలం ఎనమదల లో ఇటీవల మృతి చెందిన పాత్రికేయుడు మావర్తి సత్యం కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆర్థిక సహాయం అందించింది. జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకునేందుకు అన్నివేళలా ముందుంటామని ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు అబ్బాస్ అలీ, నీలావన వెంకటేశ్వర్లు కోశాధికారి అబ్బ దాసరి వసంతరావు అన్నారు. కష్టాల్లో ఉన్న పాత్రికేయులకు ఫెడరేషన్ అండగా ఉంటుందన్నారు. వీరితో పాటుగా సామాజికవేత్త పోలుకొండ పురుషోత్తమ దేవ్ కూడా వారితో కలిసి ఆ కార్యక్రమంలో హాజరయ్యారు.

# రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల డిమాండ్స్ డే

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (ఎపిబిజెఎ) సంయుక్తంగా ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మే 29న జర్నలిస్టుల డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర కేంద్రం విజయవాడతో సహా అన్ని జిల్లా కేంద్రాల్లో కలెక్టర్ల కార్యాలయాల వద్ద డిమాండ్స్ డే నిర్వహించి జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలను అందజేశారు. దీనిలో భాగంగా విజయవాడలోని ఆర్‌టిసి బస్టాండ్ కాంప్లెక్స్ సముదాయంలోని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయం వద్ద జర్నలిస్టులు నిరసన వ్యక్తం చేశారు. ప్లకార్డులు, బ్యానర్‌ను చేతబట్టి జర్నలిస్టుల డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఆంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలు దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. అక్రిడిటేషన్ల కోసం అనేక ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వెంకట్రావు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ కమిషనర్ టి.విజయకుమార్ రెడ్డికి జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, పెన్షన్ ఇవ్వాలని, జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని నియమించాలని, కార్మిక బీమా వర్తింపజేయాలని, జర్నలిస్టు కమిటీలను, మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, మీడియా అకాడమీలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించాలని, జర్నలిస్టుల అవార్డులు ఇవ్వాలని, ఆరోగ్య బీమా అమలుపై సమీక్షకు కమిటీని నియమించాలని కమిషనర్‌కు సమర్పించిన వినతిపత్రంలో కోరారు. దీనిపై కమిషనర్ విజయకుమార్ రెడ్డి స్పందిస్తూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజయవాడలోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావుకు జిల్లా శాఖ వినతిపత్రం సమర్పించింది.


దీనిపై కలెక్టర్ స్పందిస్తూ జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సమావేశం నిర్వహించి త్వరలో అక్రిడిటేషన్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. అలాగే విజయవాడ రూరల్ మండలం నున్నలోని ది విజయవాడ మ్యూచివల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీకి గతంలో ప్రభుత్వం మంజూరు చేసిన స్థలాన్ని స్వాధీనం చేసేందుకు ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర నాయకులు ఎ.అమరయ్య, పరమేశ్వరరావు, ఎపిబిజెఎ నాయకులు జి.వి.రంగారెడ్డి, విజయవాడ నగర అధ్యక్ష కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎం.బి.నాథన్, కృష్ణాజిల్లా కార్యదర్శి వై.శ్రీనివాస్, నగర నాయకులు వి.హెచ్.రాజు, రాఘవేంద్ర శేఖర్ పాల్గొన్నారు.




# మే 29 డిమాండ్స్ డే సందర్భంగా వివిధ జిల్లాల్లో కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేసిన ఫెడరేషన్ ప్రతినిధులు


బాపట్లలో



ఏలూరులో



చిత్తూరులో



కడపలో


విజయవాడలో


పాడేరులో


అద్దంకిలో



ఆళ్ళగడ్డలో


కాకినాడలో


తెనాలిలో


కర్నూలులో


నంద్యాలలో


తిరుపతిలో


ఒంగోలులో


విశాఖపట్నంలో


చీరాలలో


ఆంధ్రప్రదేశ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్
మరియు
ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్
విశాఖపట్నం.
జర్నలిస్టుల ఐక్యత వర్ధిల్లాలి.


బనగానపల్లెలో



ఎమ్మిగనూరులో



గిద్దలూరులో



కల్లూరులో



కనిగిరిలో


నూజివీడులో


పాణ్యంలో





ఏలూరులో

# ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్ర రాజధానితో సహా అన్ని జిల్లా కేంద్రాల్లో సమాచార శాఖ కమిషనర్‌కు, జిల్లా కలెక్టర్లకు అందజేసిన వినతిపత్రం

శ్రీ టి. విజయకుమార్‌రెడ్డి ఐ.ఐ.ఎస్., దీ: 29-05-2023

కమిషనర్ , సమాచార శాఖ,

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,

విజయవాడ.

విషయం:- ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ నిర్వహిస్తున్న “డిమాండ్స్ డే”లో భాగంగా జర్నలిస్టుల సమస్యల పరిష్కారం గురించి

ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకుని కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**1. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ ఇవ్వాలి:**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార శాఖ ఇటీవల కొత్తగా తీసుకువచ్చిన ఉత్తర్వుతో అర్హులైన జర్నలిస్టులు అనేకమంది అక్రిడిటేషన్ సదుపాయం లేకుండా పోయింది. గ్రామీణ ప్రాంతంలో పనిచేసే మండల విలేకరులు అందరూ అక్రిడిటేషన్ పొందేవారు. ఇప్పుడు సర్క్యులేషన్ పేరుతో నియోజకవర్గానికి రెండుకు తగ్గించారు. ఫెడరేషన్ విజ్ఞప్తి మేరకు మండల విలేకరికి అక్రిడిటేషన్ ఇస్తామని కమిషనర్ హామీ ఇచ్చినా జిల్లాల కమిటీలకు అదేశాలు అందకపోవడంతో ఆ హామీ అమలు కావడం లేదు. కనుక వెంటనే తదనుగుణంగా జిల్లాలన్నింటికీ ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతున్నాం.

కార్మిక శాఖ సమాచారం ఆధారంగా సమాచార శాఖ రాష్ట్ర, జిల్లా అక్రిడిటేషన్ల కమిటీల నియామకంలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించింది. అందుకు అనుగుణంగా ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది. అనంతర కాలంలో ఆ ఉత్తర్వులను అమలు చేయలేదు. ఇప్పటికైనా అక్రిడిటేషన్ కమిటీలలో ఎ.పి.డబ్ల్యు.జె.ఎఫ్‌కు, ఎపిబిజెఎకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.

**2. జర్నలిస్టులపై దాడుల నివారణకు హైపవర్ కమిటీని నియమించాలి:**

జర్నలిస్టులపై దాడులను నివారించేందుకు ప్రభుత్వం రాష్ట్ర హూంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, ఎస్.పిల ఆధ్వర్యంలో జిల్లాల్లో కమిటీలు వేసేందుకు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఆ కమిటీలను నియమించడం లేదు. తక్షణమే జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా హైపవర్ కమిటీని, జిల్లాల్లో ఎస్పి ఆధ్వర్యంలో కమిటీలను నియమించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం.

**3. జర్నలిస్టులకు గృహవసతి:**

జర్నలిస్టులకు గృహవసతి కల్పిస్తామని ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీని అమలు చేసేందుకు వీలుగా రాష్ట్రంలోని అర్హులైన జర్నలిస్టులకు గృహవసతి కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. ఈ విషయమై మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించినప్పటికీ నివేదిక వెలువడలేదు. ఎన్నో యేళ్లుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల గృహవసతి కలను నిజం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం.

విజయవాడలో నున్న సొసైటీకి స్థలం కేటాయించినా ధరనిర్ణయించపోవడంతో అర్థంతరంగా ఆగిన కేటాయింపు వ్యవహారాన్ని ఒక కొలిక్కి తీసుకురావాలని కోరుతున్నాం. విశాఖపట్నంలో జర్నలిస్టులకు స్థలం ప్రభుత్వం కేటాయించింది. జర్నలిస్టులు అందుకు తగిన మొత్తం చెల్లించినప్పటికీ భూమి అప్పగించలేదు. రెవిన్యూ శాఖ అధికారులు ఆ స్థలాన్ని విశాఖ జర్నలిస్టుల సొసైటీకి అప్పగించేందుకు వీలైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని కోరుతున్నాం. గిరిజన ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులకు సమీప మైదాన ప్రాంతాల్లో గృహవసతికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

**4. జర్నలిస్టులకు పెన్షన్:**

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేస్తున్నాయి. మనరాష్ట్రంలో జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసేందుకు గల అవకాశాలను పరిశీలించేందుకు వీలుగా ఒక కమిటీని నియమించాలని కోరుతున్నాం. అ కమిటీ నివేదిక ఆధారంగా పెన్షన్ పథకాన్ని అమలుచేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఇప్పటికే మన రాష్ట్రంలో సమాచార శాఖ పరిధిలో 'వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి' ఉంది. దాని ద్వారా చనిపోయిన జర్నలిస్టుల కుటుంబాలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందజేస్తున్నాం. ఆ నిధిని పెన్షన్ పథకంగా మార్చేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కోరుతున్నాం.

**5. కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలి:**

కార్మిక శాఖ పరిధిలో అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులకు కల్పిస్తున్న బీమా పథకం జర్నలిస్టులకు వర్తింపజేసేందుకు వీలుగా కార్మిక శాఖ కమిషనర్ పంపించిన ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ అంశంపై ప్రభుత్వం సానుకూలమైన నిర్ణయం తీసుకుని జర్నలిస్టులకు బీమా సదుపాయం కల్పించాలని కోరుతున్నాం. ఫలితంగా గ్రామీణ ప్రాంతాల్లో పనిచేసే జర్నలిస్టులందరికీ ఎంతో మేలు జరుగుతుందని మనవి చేస్తున్నాం.

**6. జర్నలిస్టు కమిటీలు:**

జర్నలిస్టుల సంక్షేమం కోసం వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ ఫండ్ కమిటీ ఏర్పాటు చేయాలి. కానీ జరగలేదు. ఆరోగ్యబీమా కార్యకలాపాలు జరుగుతున్న తీరుతెన్నులను సమీక్షించేందుకు కమిటీని నియమించాలి. అది కూడా ఏర్పాటుకాలేదు. వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ పండ్ కమిటీని తక్షణమే పునరుద్ధరించి ఈ విపత్కర పరిస్థితుల్లో కష్టాల పాలవుతున్న జర్నలిస్టులను ఆదుకునేందుకు వీలుగా తగిన మార్గదర్శకాలు రూపొందించడంతో పాటు  తగిన నిధులు కేటాయించాలని కోరుతున్నాం. వర్కింగ్ జర్నలిస్టు వెల్‌ఫేర్ ఫండ్‌కు 50 కోట్ల రూపాయలను కేటాయించాలని కోరుతున్నాం.

**7. మీడియా కమిషన్ ఏర్పాటుచేయాలి:**

మారిన పరిస్థితుల్లో జర్నలిజం వృత్తి ప్రమాదంలో పడింది. జర్నలిస్టుకు రక్షణ కొరవడండి. రక్షణ లేని వృత్తిగా జర్నలిజం ప్రపంచదేశాల్లో 161వ స్థానంలో ఉంది. ప్రజాస్వామిక దేశమైనప్పటికీ జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, పనిపరిస్థితులు, ఇతర సదుపాయాలు తదితర అంశాలన్నింటిపై అధ్యయనం చేసేందుకు మెరుగైన చర్యలు చేపట్టేందుకు వీలుగా ప్రభుత్వం మీడియా కమిషన్‌ను ఏర్పాటుచేయాలని కోరుతున్నాం. ఈ కమిషన్ పనిచేస్తున్న లేదా రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో సీనియర్ జర్నలిస్టులు, ఉన్నత అధికారులతో ఆరునెలల లోపు నివేదిక అందజేసేలా తగినచర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**8. మీడియా అకాడెమీలో ప్రాతినిధ్యం:**

రాష్ట్రంలోని ప్రెస్ అకాడెమీని మీడియా అకాడెమీగా మార్చి ప్రముఖ జర్నలిస్టు సి.రాఘవాచారి పేరు పెట్టడం సంతోషకరం. జర్నలిస్టుల నిమిత్తం చేపట్టే కార్యక్రమాలన్నింటికీ మీడియా అకాడెమీ కేంద్రస్థానంగా చేసి గవర్నింగ్ కౌన్సిల్‌ను ఏర్పాటుచేయాలి. అందులో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (ఏ.పి.డబ్ల్యు.జె.ఎఫ్), ఆంధ్రప్రదేశ్ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్టు అసోసియేషన్ (ఏ.పి.బి.జె.ఏ)లకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరుతున్నాం.

**9. జర్నలిస్టుల అవార్డులు:**

రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ జీవిత సాఫల్య అవార్డులను సీనియర్ జర్నలిస్టులకు ప్రకటించి ఇవ్వడం పట్ల ఫెడరేషన్ సంతోషం వ్యక్తం చేస్తున్నది. ప్రభుత్వం ప్రతియేటా సమాచార శాఖ అధ్వర్యంలో జర్నలిస్టులకు ఇవ్వాల్సిన అవార్డులను కొన్ని సంవత్సరాలుగా ఇవ్వడం లేదు. ప్రముఖుల పేరిట ఇస్తున్న ఈ అవార్డులు ఇచ్చేందుకు వీలుగా ప్రభుత్వం తగిన చర్యలు గైకొనాలని కోరుతున్నాం.

**10. జర్నలిస్టుల ఆరోగ్యబీమా:**

ప్రస్తుతం జర్నలిస్టులకు అమలవుతున్న ఆరోగ్యబీమా పథకం కొనసాగించడమే కాక మే 13, 14 తేదీలలో విజయవాడలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించినందుకు సమాచార శాఖకు కృతజ్ఞతలు. విశాఖపట్నం, రాజమండ్రి, తిరుపతిలలో కూడా మెగా హెల్త్‌క్యాంప్‌లు నిర్వహిస్తామని ఇచ్చిన హామీని అమలుచేయాలని కోరుతున్నాం. ఆరోగ్యబీమా అమలుకు సంబంధించి ఆరోగ్యశ్రీ, జర్నలిస్టులు, సమాచార శాఖ మధ్య సమన్వయం కొనసాగించేందుకు వీలుగా సమీక్షించే కమిటీని నియమించాలని కోరుతున్నాం.

పై సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం తగిన విధంగా స్పందించి పరిష్కరించాలని కోరుతున్నాం.

కృతజ్ఞతలతో...

భవదీయులు

(ఎస్.వెంకట్రావు) (జి.ఆంజనేయులు)

అధ్యక్షులు ప్రధానకార్యదర్శి

సెల్ నెం: 9866399883



# జర్నలిస్టులపై దాడి చేసిన అవినాష్ అనుచరులపై హత్యాయత్నం కేసు

విశ్వభారతి హాస్పిటల్ లో కడప ఎంపీ అవినాష్ రెడ్డి ని సీబీఐ అధికారులు అరెస్ట్ చేస్తారన్న సమాచారంతో అక్కడకు వెళ్లిన మీడియా ప్రతినిధుల పై అవినాష్ రెడ్డి అనుచరులు కొట్టి గాయపరిచారు. దానికి నిరసనగా ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా వ్యాప్తంగా ధర్నాలకు పిలుపునిచ్చింది.అందులో భాగంగా కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ఏపీడబ్ల్యుజెఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బసప్ప,నగర అధ్యక్షులు శివకుమార్ అధ్యక్షత న ధర్నా నిర్వహించారు.ఈ ధర్నా కు సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం, రామకృష్ణ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కె.వి నారాయణ, టిపిడి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు,

## రాజకీయ పార్టీల డిమాండ్

కాంగ్రెస్ డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తా, జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్ బాబు, బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ మల్లికార్జునలు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా కె.వి నారాయణ మాట్లాడుతూ వార్త కవరేజ్ కోసం వెళ్లిన ఆర్ టివి ఆంధ్రజ్యోతి, హెచ్ ఎం టివి మీడియా ప్రతినిధులపై దాడులు చేయడం చాలా హేయమైన చర్య అన్నారు.సీపీఎం పార్టీగా జర్నలిస్టులకు ప్రతి పోరాటంలో సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. సీపీఐ జిల్లా నాయకులు జగన్నాథం మాట్లాడుతూ రక్షణ లేకుండా రాక్షస పాలనలో ఉన్నామా ప్రజల మధ్య ఉన్నామా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. మీడియా పై దాడిని సీపీఐగా ఖండిస్తున్నామన్నారు. టిడిపి జిల్లా అధ్యక్షులు సోమిశెట్టి మాట్లాడుతూ ఇంతటి అరాచకపాలన ఎక్కడ చూడలేదు మీడియాకు కూడా స్వేచ్ఛ లేకుండా దాడులు తెగిస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కర్నూలును టెన్షన్ వాతావరణం సృష్టిసస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మీడియా వారిని దాడి చేసిన వారిని అరెస్టు చేసి నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ

డిసిసి అధ్యక్షులు సుధాకర్ బాబు, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ గుప్తాలు మాట్లాడుతూ తీవ్రవాదులు ఉగ్రవాదులు ఉండే చోట ఉన్నామా అనే అనుమానం వ్యక్తమవుతుంది. వైసిపి పాలనలో ప్రజలకు, పార్టీలకు, మీడియాకు కూడా కనీస స్వేచ్ఛ లేకుండా అరాచక పాలన చేస్తున్నారన్నారు. జనసేన రాష్ట్ర నాయకులు చింత సురేష్ మాట్లాడుతూ జర్నలిస్ట్ లపై దాడిని రాష్ట్ర పార్టీ తీవ్రంగా ఖండిస్తూ జర్నలిస్ట్ లకు ఎప్పుడు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని దాడి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు.బీఆర్ఎస్ పార్టీ జిల్లా కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ జర్నలిస్ట్ లపై దాడి చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ ఎస్ జర్నలిస్టుల కు అండగా ఉంటుందన్నారు. ఏపీడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి, నగర కార్యదర్శి నాగేంద్ర, సీనియర్ జర్నలిస్ట్ పానుగంటి చంద్రయ్య, ప్రజాశక్తి స్టాఫ్ రిపోర్టర్ ఎం.యూ.వినయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల పై దాడి చేసిన వారిపై హత్య యత్నం కేసులు నమోదు చేసి చట్టరీత్య కేసులు నమోదు చేయాలి.జర్నలిస్టుల పై దాడులు జరిగిన దానిపై డీఎస్పీ స్థాయి అధికారితో విచారణ చేపట్టాలి.దాడి చేసి గాయపడిన జర్నలిస్ట్ లకు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. తక్షణమే చర్యలు తీసుకోకుంటే దశల వారిగా ఉద్యమాలు ఉధృతం చేస్తామని విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ కార్యాలయం ముందు ఉన్న గాంధీ విగ్రహానికి వినతిని అందించారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆడిషినల్ ఎస్పి ప్రసాద్ కు వినతిని అందించారు. ఆడిషినల్ ఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ డిఎస్పీ స్థాయి అధికారి ఎస్పై లను మహిళ పోలీస్ లను ఏర్పాటు చేసి విచారణకు అదేశించేలా ఎస్పి కి విన్నవించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి నజీర్ బాషా,ఉపాధ్యక్షులు విద్య సాగర్, సహాయ కార్యదర్శి సునీల్ కుమార్, నాయకులు వెంకటేష్, నాగేంద్రుడు, మోహన్ , గోపి, మెట్రో టివి స్టాఫర్ మధు, నాగేష్, కిషోర్ కుమార్ రెడ్డి, ఎఐవైఎఫ్, జనసేన, బీఆర్ ఎస్ పార్టీ నాయకులు, జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





# పాయకరావుపేట ప్రెస్ క్లబ్, ఏపీడబ్ల్యూజెఎఫ్ కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక


ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజెఎఫ్) అనకాపల్లి జిల్లా పాయకరావుపేట ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశం పాయకరావుపేట ద్వారక హొటల్ ల్లో జరిగింది. ఏపీడబ్ల్యూజెఎఫ్ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు భీశెట్టి వెంకటేష్, కార్యదర్శి బణికుల ఈశ్వరరావుల సమక్షంలో జరిగిన ఈ సమావేశంకు ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు ముత్తా గోవింద్ అధ్యక్షత వహించారు.ప్రెస్ క్లబ్ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు, విలేఖరులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇందుకోసం అనుసరించాల్సిన పరిష్కార మార్గాలను గూర్చి చర్చించారు. జర్నలిస్టులకు అవసరమైన అక్రిడేషన్లు, ఇంటి స్థలాల మంజూరు కోసం చేపట్టవలసిన అంశాలను వివరించారు. అనంతరం పాయకరావుపేట నియోజకవర్గ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా



ఎన్నుకున్నారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడుగా పినపాత్రుని రామం (రాము), కార్యదర్శిగా కీర్తి కన్నబాబు, ఉపాధ్యక్షురాలి గా మొల్లేటి వీర వెంకట లక్ష్మి కుమారి, సహాయ కార్యదర్శిగా గింజాల వెంకట రమణ, కోశాధికారిగా మురుకుర్తి శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా వంగలపూడి మధుబాబు, పసగడుగుల శేఖర్, సాధు వరప్రసాద్ (వర్మ), వడాల బ్రహ్మలింగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సంధర్భంగా సమావేశానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, కార్యదర్శి ఈశ్వరరావులను పాయకరావుపేట ప్రెస్ క్లబ్ సభ్యులు శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పాయకరావుపేట ప్రెస్ క్లబ్ కు నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు పినపాత్రుని రామం(రాము), కీర్తి కన్నబాబు కార్యవర్గ సభ్యులను ప్రెస్ క్లబ్ నాయకులు, సభ్యులు అభినందించారు. ఈ సమావేశంలో ప్రెస్ క్లబ్ మాజీ గౌరవ అధ్యక్షుడు బొడ్డపాటి రమేష్ బాబు, మాజీ అధ్యక్షుడు ముత్తా గోవింద రావు, మాతా కన్న కుమార్, చందా ఏసుబాబు (రామకృష్ణ), గర్లంక శివ రామకృష్ణ (శివ), బెందుర్తి ధర్మయ్య (శ్యామ్), చోడిశెట్టి వెంకటేష్ , గెడ్డమూరి అప్పారావు (నాని) తదితరులు పాల్గొన్నారు.

# కారాగారం కాదిది కమనీయ మందిరం!

**(లండన్ జైళ్లలోనూ అదే ఘోరమైన తిండి, అవే అరకొర సౌకర్యాలు, అవే ఎలుకలు, అవే హింసలు, అవే ఆర్తనాదాలు, అవే ఆత్మహత్యలు... నాలుగేళ్లుగా లండన్ జైలులో మగ్గుతున్న జూలియన్ అసాంజ్ ఇవాళ పట్టాభిషిక్తుడైన మూడో చార్లెస్‌కు నిన్న రాసిన వ్యంగ్య లేఖ చూడండి)**




రాజాధిరాజు మూడవ చార్లెస్ కు జూలియన్ అసాంజ్ విన్నపం

మహారాజరాజశ్రీ మూడవ చార్లెస్ గారి సమ్ముఖానికి,

మా సర్వంసహా చక్రవర్తులవారి పట్టాభిషేక సుముహూర్తమున, ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని మీ సొంత సామ్రాజ్యంలోని మరొక సామ్రాజ్యాన్ని సందర్శించవలసిందిగా హృదయపూర్వక ఆహ్వానం అందజేయుట సముచితమని నేను భావిస్తున్నాను. ఆ సామ్రాజ్యం మహారాజ రాజశ్రీ వారి బెల్మార్ష్ కారాగారం.

"దయాగుణపు విశిష్టతకు ఎటువంటి ఆటంకములూ లేవు. అది స్వర్గం నుంచి కింద నేల మీద కురిసే సుతిమెత్తని వానచినుకుల్లా జారిపడుతుంది" అన్న సుప్రసిద్ధ నాటక రచయిత వివేకవంతమైన మాటలు మీకు తప్పనిసరిగా గుర్తు వస్తాయనడంలో

**మూడవ చార్లెస్ (చార్లెస్ ఫిలిప్ ఆర్థర్ జార్జ్), తన తల్లి రెండో ఎలిజబెత్ 2022 సెప్టెంబర్ 8న మరణించాక, 73వ ఏట 2023 మే 6 న యునైటెడ్ కింగ్‌డమ్‌కూ, కామన్ వెల్త్‌లోని ఇతర 14 దేశాలకూ రాజుగా పట్టాభిషిక్తుడయ్యాడు.**

**జూలియన్ పాల్ అసాంజ్ ఆస్ట్రేలియాకు చెందిన సంపాదకుడు, ప్రచురణకర్త, సైబర్ కార్యకర్త. 2006లో స్థాపించిన వికీలీక్స్ సంస్థ తరఫున 2010లో అమెరికా ప్రభుత్వ సైనిక గూఢచార రహస్యాలను బైటపెట్టినందుకు అమెరికా ప్రభుత్వం అసాంజ్ మీద కత్తిగట్టింది. తప్పుడు ఆరోపణలపై స్వీడన్ ప్రభుత్వం అరెస్టు వారెంట్ జారీ చేసేలా ఒత్తిడి చేసింది. స్వీడన్ న్యాయస్థానాలలో ఓడిపోయిన అసాంజ్ లండన్ లోని ఈక్వడార్ రాయబార కార్యాలయంలో ఆశ్రయం తీసుకున్నాడు. 2012 ఆగస్ట్‌లో ఈక్వడార్ ప్రభుత్వం అసాంజ్‌ను కాందిశీకుడిగా గుర్తించి రక్షణ కల్పించింది గాని, అమెరికా ఈక్వడార్ మీద కూడ ఒత్తిడి తెచ్చి ఆశ్రయాన్ని రద్దు చేయించింది. 2019 ఏప్రిల్ లో ఈక్వడార్ ఆశ్రయం రద్దు చేస్తున్నానని ప్రకటించగానే లండన్ పోలీసులు ఈక్వడార్ రాయబార కార్యాలయంలోకి జొరబడి అసాంజ్‌ను అరెస్టు చేసి అప్పటినుంచీ బెల్మార్ష్ జైలులో నిర్బంధించారు. నాలుగు సంవత్సరాలకు పైగా జైలులో ఉన్న అసాంజ్ మీద దేశబహిష్కారం విధించి తనకు అప్పగించాలని యునైటెడ్ కింగ్‌డమ్ ప్రభుత్వం మీద అమెరికా ఒత్తిడి తెస్తున్నది.**

నాకు సందేహమే లేదు.

ఆహా, కాని మీ చరిత్రాత్మక పాలన మొదలయ్యే సందర్భంలో లెక్కకు వచ్చే దయ గురించి ఆ సాహిత్యకారుడికి ఏం తెలుసు? ఒక సమాజపు ప్రమాణాలను అది తన ఖైదీలతో ఎలా వ్యవహరిస్తుందనే దాన్ని బట్టే కొలవాలని ఎవరైనా నిజంగా తెలుసుకోగలరు. ఆ విషయంలో మీ సామ్రాజ్యం కచ్చితంగా అత్యుత్తమమైనది.

మహారాజరాజశ్రీ వారి బెల్మార్ష్ కారాగారం లండన్‌లోని వన్, వెస్టర్న్ వే అనే సుప్రసిద్ధ చిరునామాలో ఉంది. గ్రీన్ విచ్‌లోని ఓల్డ్ రాయల్ నేవల్ కాలేజీ నుంచి నక్కల వేటకు వెళ్లినంత దగ్గర. అంత గౌరవనీయమైన వ్యవస్థ మీ పేరు మీద ఉండడం ఎంత సంతోషదాయకం! ఇక్కడే మీ విధేయ పాలితులలో 687 మంది బందీలుగా ఉన్నారు. నిజానికి వాళ్లు పశ్చిమ యూరప్‌లోకెల్లా అతి ఎక్కువ మంది ఖైదీలు ఉన్న దేశంగా యునైటెడ్ కింగ్‌డమ్ కీర్తిని సజావుగా నిలుపుతున్నారు. మీ మహత్తర ప్రభుత్వం ఇటీవలనే ప్రకటించినట్టు మీ సామ్రాజ్యం "ఒక శతాబ్దంగా అతి పెద్ద జైలు స్థలాల విస్తరణ''ను కొనసాగిస్తున్నది. రానున్న నాలుగు సంవత్సరాలలో జైలు ఖైదీల సంఖ్య 82,000 నుంచి 1,06,000కు పెరిగిపోతుందనే ఆశావహమైన అంచనాలు వేస్తున్నది. అబ్బ, ఎంత ఘనత, నిజంగానే!

ఇబ్బంది పడిన ఒక విదేశీ సార్వభౌమాధికారం తరపున మహారాజ రాజశ్రీ ఆదేశాల ప్రకారం ఒక రాజకీయ ఖైదీగా ఉన్న నాకు ఈ ప్రపంచ స్థాయి వ్యవస్థ నాలుగు గోడల మధ్య నిర్బంధంలో ఉండే గౌరవం దక్కింది. నిజంగా, మీ సామ్రాజ్యానికి అవధులు లేవు.

ఈ సామ్రాజ్యంలో మీరు పర్యటించేటప్పుడు, రోజుకు రెండు పౌండ్ల ఔదార్యభరితమైన నిధితో మీ విధేయ పాలితులకు అందజేస్తున్న రుచికరమైన ఆహారపదార్థాలను విందు కుడిచే అవకాశం మీకు దక్కుతుంది. కోడి మాంసం నుంచి చేశామని చెప్పుకునే రకరకాల ఆకారాల ముక్కలు ఎక్కడబడితే అక్కడ నిండి, వాటితో ట్యూనా చేపల తలలు కలిపిన వంటకాన్ని చవి చూడండి. అయితే మీరు చింత చెందనక్కరలేదు. అల్కాట్రాజ్, శాన్ క్వెంటిన్ వంటి తక్కువ స్థాయి సంస్థలలో లాగ ఇక్కడ అందరూ కలిసి కూచుని ఉమ్మడిగా తినే భోజనశాల లేదు. బెల్మార్ష్‌లో ఖైదీలు ఒంటరిగా తమ సెల్ లోపలనే తినాలి, తమ భోజనాన్ని సంపూర్ణ ఏకాంతంలో అనుభవించేలా చూసే గొప్ప అదృష్టం అది.

ఈ ఆహార విహారాల తర్వాత, మీ పాలితులకు బెల్మార్ష్ ఇతోధికమైన విద్యాసౌకర్యాలు కల్పిస్తుందని నేను మీకు హామీ ఇవ్వగలను. "ఎటువైపు వెళ్లాలో దారి తెలిసేలా పిల్లవాడికి శిక్షణ ఇవ్వండి: వృద్ధాప్యంలోనైనా ఆ దారి తప్పకుండా చూడండి'' అని ప్రావర్బ్స్ 22:6లో చెప్పినట్టుగా చూసే విద్య అది. ఆ తర్వాత ఔషధాలు పంపిణీ చేసే చోట ఒకరి మీద ఒకరు పడే పొడవాటి వరుసలు చూడండి. అక్కడ ఖైదీలందరూ తమ మందుల చీటీలు పట్టుకుని నిలబడతారు. ఆ మందులు రోజూ వేసుకోవడానికి కాదు, ఖైదీలకు కనబడే కాస్త దిగంతాన్ని పెంచుకునే మహత్తర అనుభవపు ఏకైక అవకాశం అది.

అలాగే, మీకు ఇటీవలనే మరణించిన నా స్నేహితుడు మానుయెల్ శాంటోస్‌కు చివరి గౌరవం చెల్లించే అవకాశం కూడ దక్కుతుంది. ఆయన ఒక గే. ఆయనను బోల్సనారో పాలనలోని బ్రెజిల్‌కు పంపడానికి మీ ప్రభుత్వం నిర్ణయించగా నిరీక్షణలో ఉన్నాడు. తన పక్కబట్టల దారాలు పీకి ఒక మొరటు తాడు తయారు చేసుకుని ఉరి వేసుకుని చనిపోయిన ఆయన సెల్ నా సెల్ నుంచి ఎనిమిది గజాల దూరంలోనే ఉంది. అద్భుతమైన ఆయన గొంతు ఇంక ఎప్పటికీ వినబడని నిశ్శబ్దంలోకి వెళ్ళిపోయింది.

మీరు ఇంకా బెల్మార్ష్ లోలోతుల్లోకి వెళితే, ఆ నాలుగు గోడల మధ్య అత్యంత ఒంటరి స్థలాన్ని కనుగొంటారు. దాని పేరు హెల్త్ కేర్. కాని ఖైదీలందరూ దాన్ని ముద్దుగా హెల్ కేర్ అని పిలుచుకుంటారు. అక్కడ ప్రతి ఒక్కరి భద్రత కోసం ఎంత సున్నితమైన సూత్రాలు తయారు చేశారో చూసి మీరు ముచ్చట పడతారు. ఆ సూత్రాల ప్రకారం చదరంగం ఆట నిషేధం. కాని అంతకన్న చాల తక్కువ ప్రమాదకరమైన చెక్కర్స్ ఆడుకోవడానికి అనుమతి ఉంది.

హెల్ కేర్ లోలోపల బెల్మార్ష్ లోకెల్లా

అత్యంత మహత్తరమైన, మీ హృదయాన్ని ఉప్పొంగించే స్థలం ఒకటుంది. అసలది బెల్మార్ష్‌లోనే కాదు, మొత్తం యునైటెడ్ కింగ్‌డమ్‌లోనే అత్యుత్తమ స్థలం. అందుకే దానికి బెల్మార్ష్ ఎండ్ ఆఫ్ లైఫ్ స్వీట్ అని గంభీరమైన పేరు పెట్టారు. మీరు అక్కడికి వెళ్లి శ్రద్ధగా ఆలకించండి. ఖైదీల అరుపులూ కేకలూ వినబడతాయి. "అన్నా, నేనిక్కడ చచ్చిపోతున్నా" అనే ఆ కేకలు మీ మహా ఘనత వహించిన చెరసాల లోపల జీవితమూ మరణమూ కూడా ఎంత నాణ్యమైనవో తెలిపే నిదర్శనాలు.

అయితే భయపడకండి. ఈ ఎత్తయిన గోడల మధ్యనే మీరు సౌందర్యాన్ని కూడ చూడగలరు. గోడల పైన ముళ్లతీగల మీద బారులుతీరి కూచున్న కాకుల్ని ఎలుకలను చూస్తే నయనానందం కలుగుతుంది. ఇక మీరు వసంతకాలంలో వచ్చారా, జైలు మైదానంలో దారితప్పిన చిన్న బాతులు పొదిగిన చిన్నారి బాతుపిల్లలను కూడ చూడగలరు. కాని అవి చూడడానికి ఆలస్యం చేయకండి లేకపోతే ఆకలిగొన్న ఎలుకలు ఆ బాతుపిల్లల జీవితాలను క్షణభంగురంగా మార్చగలవు.

మహారాజాధిరాజ చార్లెస్ గారూ, హిజ్ మాజెస్టీస్ ప్రిజన్ బెల్మార్ష్‌ను ఒక్కసారి సందర్శించమని నేను మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను. ఎందుకంటే అది ఒక రాజోచిత గౌరవం. మీరు మీ పాలనను ప్రారంభించబోతున్నప్పుడు "దయామయులు ధన్యులు వారు దయను పొందుదురు" అనే కింగ్ జేమ్స్ బైబిల్‌లో మాటలను (మాథ్యూ 5:7) ఎల్లప్పుడూ గుర్తు తెచ్చుకోవాలని నేను కోరుతున్నాను. దయే మీ రాజ్యానికి, బెల్మార్ష్ గోడల లోపలా బైటా కూడా దారి చూపే దీపంగా ఉండుగాక.

మీ అత్యంత విధేయుడైన పాలితుడు,

**జూలియన్ అసాంజ్**

ఖైదీ నం. ఎ9379ఎవై

5 మే 2023

(ఎన్.వేణుగోపాల్ వాల్ నుండి)




**కడప జిల్లా పర్యటనలో ఉన్న సమయంలో తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేసిన కడప జిల్లా ఫెడరేషన్ ప్రతినిధులు**



# జర్నలిస్ట్ సుబ్బారావుకు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని తెనాలిలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నిర్వహణలో టాలెంట్ ఎక్స్ ప్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ మేకల సుబ్బారావుకు అంబేద్కర్ ఎక్స్ లెన్సీ అవార్డ్ 2023ను కనపర్తి రత్నాకర్ అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన పురస్కార ప్రదానోత్సవ సభకు ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షుడు మంచికలపూడి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి దేశానికి దిక్సూచి అయిన మహనీయుడు అంబేద్కర్ పేరున అవార్డు ప్రదానోత్సవం ఎంతో ప్రతిష్టాత్మకమైనదని, దీనిని ప్రతి ఏటా కొనసాగించేందుకు పూర్తిస్థాయి సహకారం ఉంటుందన్నారు. పురస్కార గ్రహీత సుబ్బారావును అభినందించారు. నియోజక వర్గ ప్రెసిడెంట్ అంబటి శ్యామ్ సాగర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డులను టాలెంట్ ఎక్స్ ప్రెస్ పేరిట ప్రదానం చేయుటం శ్లాఘనీయమన్నారు. అవార్డుల ప్రదానోత్సవానికి సహకారం అందిస్తున్న కనపర్తి రత్నాకర్, అంబేద్కర్ అవార్డు గ్రహీత సుబ్బారావును అభినందించారు. నిర్వాహకులు రత్నాకర్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పత్రికలు స్థాపించి పాత్రికేయరంగంలోనూ తన ముద్ర వేసుకున్నారన్నారు. బహిష్కృత భారతి, మూక్ నాయక్ అనే పత్రికల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారన్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో గత రెండేళ్లుగా పత్రికారంగంలో సేవలు అందిస్తున్న పాత్రికేయులకు అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డులను అందజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ సంఘనాయకులు, అంబేద్కర్ వాది కనపర్తి బెన్హర్, ఫెడరేషన్ డివిజన్ కార్యదర్శి దొండపాటి కోటేశ్వరరావు, గురిందపల్లి ప్రభాకరరావు, ఎస్ ఎస్ జహీర్, గుమ్మడి ప్రకాషరావు, దేవరపల్లి నాగరాజు, దాసరి వేంకటేశ్వరరావు, మునిపల్లి శ్రీకాంత్, చొప్పవరపు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# ఫెడరేషన్ నాయకులు దాసరి కామేశ్వరరావు కన్నుమూత

సీనియర్ జర్నలిస్ట్ దాసరి కామేశ్వరరావు అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామానికి చెందిన ఆయన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఉమ్మడి కృష్ణా జిల్లాలో యూనియన్ బోలోపేతానికి తీవ్రంగా కృషి చేశారు. ఆ తర్వాత రాష్ట్ర యూనియన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా సేవలందించారు. ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికల్లో విజయవాడ రూరల్ విలేకరిగా సుదీర్ఘకాలం పని చేశారు. జిల్లా ఫెడరేషన్‌లో ప్రతి సభ్యునికి ఆయన సుపరిచితులు. జిల్లా కమిటీలు నియోజవర్గ కమిటీల ఏర్పాటులో ఆయన కీలకపాత్ర పోషించారు. ఆయన విజయవాడ రూరల్ ప్రజాశక్తి రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్నారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ విజయవాడ పిన్నమనేని పాలిక్లినిక్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. సీనియర్ జర్నలిస్టు, ఫెడరేషన్ పురోభివృద్ధికి కృష్ణాజిల్లా నిర్మాణంలో తీవ్రంగా కృషి చేసిన నాయకుడు దాసరి కామేశ్వరరావు మృతి పట్ల నేషనల్ అలయన్స్ ఆఫ్ జర్నలిస్ట్, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్, ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్ లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశాయి. ఫెడరేషన్ ఆవిర్భావం నుంచి కృష్ణాజిల్లాలో జర్నలిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు కృషిచేసిన కామేశ్వరరావు మృతి ఫెడరేషన్‌కు తీరని లోటు. రామేశ్వరరావు మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపీ బీజేఏ, ఎన్ఏజేలు ప్రగాఢ సానుభూతిని ప్రకటించాయి.




**విజయవాడలో మే 17న ఠాగూర్ గ్రంథాలయంలో జరిగిన ఫెడరేషన్ కార్యవర్గ సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించిన జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్**

## కొత్త దర్బార్ ప్రతాప్ కన్నుమూత



ఏలూరులో జర్నలిస్టులందరినీ ఆప్యాయంగా పలకరించే కొత్త దర్బార్ సంపాదకులు ప్రతాప్ ఆకస్మికంగా గుండెపోటుతో చనిపోయారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా కార్యక్రమాల్లో ఆయన చురుకైన పాత్ర నిర్వహించారు. సంఘం చేపట్టే అన్ని కార్యక్రమాలకు తప్పనిసరిగా హాజరయ్యేవారు. ఆయన మృతికి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ పశ్చిమగోదావరి జిల్లా కన్వీనింగ్ కమిటీ ప్రతినిధులు బాలశౌరి, జబీర్, శేఖర్‌లు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## గుండెపోటుతో రిపోర్టర్ అశోక్ మృతి



హైదరాబాద్ మలక్‌పేటలో సివిఆర్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న అశోక్‌కు ఆకస్మికంగా గుండెపోటు రావడంతో ఆస్పత్రికి తరలించారు. కామినేని ఆస్పత్రిలో చికిత్స జరుగుతుండగా ఆయన మృతిచెందాడు. అశోక్ రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందినవాడు. ఆయన మృతి పట్ల నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు.

## కిలారు ముద్దు కృష్ణ హఠాన్మరణం



తిరువూరు సీనియర్ పాత్రికేయులు కిలారు ముద్దుకృష్ణ స్థానిక అశోక్ నగర్ లోని ఆయన స్వగృహంలో గుండెపోటుతో మరణించారు. 1990 దశకంలో ఈనాడు, ఆంధ్రజ్యోతి దినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేసిన ముద్దుకృష్ణ స్థానికంగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె వున్నారు. ఆయన మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.కలిమిశ్రీ, ఎంబినాథన్‌లు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

## దయానందరాజు ఆకస్మిక మృతి



సీనియర్ జర్నలిస్టు, గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులు నీలం దయానంద రాజు హైదరాబాద్‌లో ఆకస్మికంగా మరణించారు. ఆయన గతంలో ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్ ఎడిటర్‌గా, ఉదయం దినపత్రికలో సుదీర్ఘ కాలంగా జర్నలిస్టుగా, జర్నలిస్టు సంఘం నాయకులుగా పనిచేసారు. దయానంద్ రాజు మృతికి నేషనల్ అలయెన్స్ ఆఫ్ జర్నలిస్టు (ఎన్.ఎ.జె) తెలంగాణ కన్వీనర్ ఎం.ఎ.రవూఫ్ సంతాపం తెలియజేశారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.








రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని యువగళం పాదయాత్ర నిర్వహిస్తున్న తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శి నారా లోకేష్‌కు కర్నూలు జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరులలో వినతిపత్రం అందజేస్తున్న కర్నూలు జిల్లా ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రతినిధులు

ఒక మనిషి పేదరికం నుంచి బయటపడాలంటే అది చదువుతోనే సాధ్యం.. ఒక కుటుంబం తలరాతను మార్చే శక్తి చదువుకు మాత్రమే ఉంది..
ఒక మనిషి జీవన ప్రమాణం, జీవన ప్రయాణాన్ని నిర్దేశించేది చదువే. అలాంటి చదువుకు పేదరికం అడ్డంకి కాకూడదనే మీ పిల్లల చదువు బాధ్యతను నేను తీసుకున్నాను.. ఉన్నత విద్యను మరింత ప్రోత్సహించేలా, ఉచితంగా అందించేలా అన్ని చర్యలు తీసుకున్నాం.. - మీ ముఖ్యమంత్రి

# జగనన్న విద్యా దీవెన

## పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్..

క్రమం తప్పకుండా ఏ త్రైమాసికం ఫీజు ఆ త్రైమాసికం అయిన వెంటనే చెల్లిస్తూ..



శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి

**జనవరి-మార్చి 2023 త్రైమాసికానికి 9.95 లక్షల మంది విద్యార్థులకు లబ్ధి చేకూరుస్తూ రూ. 703 కోట్లను తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు లో బటన్ నొక్కి, విద్యార్థుల తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేసిన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వైఎస్. జగన్ మోహన్ రెడ్డి..**



గత ప్రభుత్వం అరకొరగా ఇచ్చే ఫీజుల్లో సైతం బకాయిలు పెడుతూ 2017 సం॥ నుండి పెట్టిన బకాయిలు రూ.1,778 కోట్లతో కలిపి

జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన క్రింద నేడు అందిస్తున్న లబ్ధితో పాటు ఇప్పటి వరకు మన జగనన్న ప్రభుత్వం అందించిన మొత్తం సాయం రూ. 14,912.43 కోట్లు..



## 'జగనన్న విద్యా దీవెన'

పేద విద్యార్థులు కూడా పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో.. ఐటిఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు చదివే పేద విద్యార్థులు కాలేజీలకు చెల్లించాల్సిన పూర్తి ఫీజుల మొత్తాన్ని క్రమం తప్పకుండా ఏ త్రైమాసికానికి ఆ త్రైమాసికం ముగిసిన వెంటనే కుటుంబంలో ఎంత మంది పిల్లలుంటే అంత మంది పిల్లలకు ఇచ్చేలా, వారి తల్లుల ఖాతాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..



## 'జగనన్న వసతి దీవెన'

ఉన్నత చదువులు చదివే పేద విద్యార్థులు భోజన, వసతి ఖర్చుల కోసం ఇబ్బంది పడకుండా ఏటా రెండు వాయిదాల్లో ఐటిఐ విద్యార్థులకు రూ. 10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ. 20 వేల చొప్పున ఆర్థిక సాయం.. కుటుంబంలో ఎంత మంది చదువుతుంటే అంత మందికీ.. వారి తల్లుల ఖాతాల్లో సంవత్సరానికి రెండు దఫాల్లో నేరుగా జమ చేస్తున్న జగనన్న ప్రభుత్వం..





## ఉన్నత విద్యకు ప్రోత్సాహం..

- పేద విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేలా పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు భోజన, వసతి సౌకర్యాలకు కూడా ఆర్థిక సాయం అందిస్తూ జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన.
- జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ తో ప్రస్తుత అవసరాలకు తగ్గట్లు కరిక్యులమ్ లో మార్పులు చేసి నాలుగేళ్ల ఆనర్స్ కోర్సులు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచి వారు వెంటనే ఉపాధి పొందేలా 30 శాతం నైపుణ్యాభివృద్ధి కోర్సులు.
- కరిక్యులమ్‌లో భాగంగా ఆన్‌లైన్ వర్టికల్స్. దీనివల్ల విద్యార్థులు తాము చదువుతున్న కోర్సులతో పాటు తమకు అవసరమైన ఇతర నైపుణ్యాలు ఆన్‌లైన్‌లో నేర్చుకునే వెసులుబాటు.
- కరిక్యులమ్‌లో 10 నెలల కంపల్సరీ ఇంటర్న్‌షిప్ పెట్టడం ద్వారా విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్న జగనన్న ప్రభుత్వం.
- 40 నైపుణ్యాలలో 1.62 లక్షల మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు మైక్రోసాఫ్ట్‌తో ఒప్పందం. ఇప్పటికే 1.20 లక్షల మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీలో, అదే విధంగా Salesforceలో 33,000, AWSలో 23,000, Nasscomలో 20,000, Palo Altoలో 10,000, Alteryx Data Analyticsలో 7,000 మందికి శిక్షణ పూర్తి చేసి సర్టిఫికెట్స్ పంపిణీ.. దేశంలో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 2 లక్షలకంటే ఎక్కువ సర్టిఫికేషన్స్ సాధించిన ఏకైక రాష్ట్రం మనదే.

### సత్ఫలితాలిస్తున్న జగనన్న ప్రభుత్వ సంస్కరణలు

- ఇంటర్ పాసై పై చదువులకు దూరమైన విద్యార్థుల సంఖ్య 2018-19లో 81,813 కాగా జగనన్న ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యా దీవెన, వసతి దీవెన కారణంగా ఈ సంఖ్య గణనీయంగా తగ్గి 2022-23 నాటికి కేవలం 22,387 కు చేరింది. 2022-23 నాటికే ఇంటర్ పాసై పై చదువులకు పోలేని విద్యార్థుల జాతీయ సగటు 27% కాగా, మన రాష్ట్రంలో ఇది కేవలం 6.62% మాత్రమే..
- 2018-19 సంవత్సరంలో 32.4 శాతంగా ఉన్న స్థూల నమోదు నిష్పత్తి (GER).. రాబోయే రోజుల్లో GER శాతం 70కి తీసుకు వెళ్ళేలా చర్యలు. 2018-19లో సగటున ప్రతి 100 మంది బాలురకు 81 మంది బాలికలు కళాశాలల్లో చేరితే 2020-21 నాటికి ఈ సగటు 94కు పెరిగింది..
- 2018-19లో 37,000గా ఉన్న క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ గణనీయంగా పెరిగి 2021-22 నాటికి 85,000 కు చేరడం విశేషం.. ఈ ఏడాదిలో ఇప్పటికే 80వేల మందికి ప్లేస్‌మెంట్స్.. ఆగస్టులో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ముగిసేనాటికి ఈ సంఖ్య మరింతగా పెరిగే అవకాశం.

## డిజిటల్ విద్య దిశగా అడుగులు..

8వ తరగతి విద్యార్థులకు బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు.. నాడు-నేడు ద్వారా ఇప్పటికే అభివృద్ధి చేసిన పాఠశాలల్లో 6వ తరగతి పైన ప్రతి క్లాస్ రూమ్ లో ఉండేలా 30,213 ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్, 10,038 ఫౌండేషన్, ఫౌండేషన్ ప్లస్ స్కూళ్లలో స్మార్ట్ టీవీలు.. ప్రభుత్వ బడులు కార్పొరేట్ బడులతో పోటీపడటం కాదు, కార్పొరేట్ బడులే ప్రభుత్వ బడులతో పోటీపడాలి అన్న లక్ష్యంతో విద్యావ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టిన జగనన్న ప్రభుత్వం..

## తల్లులకు మనవి..

మీ ఖాతాల్లో జమ అయిన ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్మును వారం, పది రోజుల్లో కళాశాలలకు చెల్లించాలని విజ్ఞప్తి.. ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు మీకు అందిన తర్వాత కూడా మీరు కళాశాలకు చెల్లించకపోతే, తదుపరి విడత నేరుగా కాలేజీలకే జమ చేయవలసి వస్తుంది.

ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో ఏ సమస్య ఉన్నా టోల్ ఫ్రీ నెం 1902ను సంప్రదించండి

## తేడా గమనించండి !!

| ఇది కేవలం విద్యా రంగంలో సంక్షేమ పథకాలపై మాత్రమే జగనన్న ప్రభుత్వం గత 47 నెలల్లో చేసిన వ్యయం... | | | ఇదీ గత ప్రభుత్వ 5 ఏళ్లలో విద్యా రంగ దుస్థితి.. |
|---|---|---|---|
| పథకం పేరు | లబ్ధిదారుల సంఖ్య | అందించిన మొత్తం రూ. కోట్లలో | పథకం వివరాలు |
| జగనన్న అమ్మ ఒడి [illegible] రూ. 15,000 | 44,48,865 | 19,674.34 | లేదు |
| జగనన్న విద్యా దీవెన పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ | 26,98,728 | 10,636.67 | [illegible] రూ.1,778 కోట్లు [illegible] |
| జగనన్న వసతి దీవెన వసతి, భోజన ఖర్చుల కోసం.. | 25,17,245 | 4,275.76 | |
| జగనన్న విద్యా కానుక [illegible] | 47,40,421 | 2,368.33 | [illegible] |
| జగనన్న గోరుముద్ద [illegible] | 43,26,782 | 3,590.00 | [illegible] రూ. 450 కోట్లు [illegible] |
| పాఠశాలల్లో "నాడు-నేడు" మొదటి దశ రెండో దశ [illegible] రూ.17,805 కోట్ల వ్యయంతో మొత్తం 45,975 [illegible] | 15,715 (పాఠశాలలు) 22,344 (పాఠశాలలు) | 3,669.00 8,000.00 | శిథిలావస్థలో బడులు.. సౌకర్యాలు లేవు.. |
| వైఎస్సార్ సంపూర్ణ పోషణ [illegible] | 35,70,675 | 6,141.34 | [illegible] రూ. 500 కోట్లు [illegible] |
| స్వేచ్ఛ (శానిటరీ నాప్‌కిన్స్) [illegible] | 10,01,860 | 32.00 | లేదు |
| 8వ తరగతి విద్యార్థులు, టీచర్లకు ట్యాబ్‌లు [illegible] | 5,18,740 | 686.87 | లేదు |
| జగనన్న విదేశీ విద్యా దీవెన [illegible] TIMES [illegible] 21 [illegible] రూ.1.25 [illegible] | 1,858 | 132.41 | [illegible] 2016-17 [illegible] రూ. 318 కోట్లు [illegible] |
| వైఎస్సార్ కళ్యాణమస్తు, వైఎస్సార్ షాదీ తోఫా [illegible] | 16,668 | 125.50 | [illegible] |
| మొత్తం | | రూ. 59,331.22 కోట్లు | |

శ్రీ. మేరుగు నాగార్జున, సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు
శ్రీ. బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా మాత్యులు

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌరసంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం